

నీలిమారాణికి టీవీయాంకర్స్ ప్రతిభా పురస్కారం బహూకరిస్తున్న రమణాచారి

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' యాంకర్‌కు ప్రతిభా పురస్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఏబీఎన్-ఆంధ్రజ్యోతి యాంకర్ ఎం.నీలిమారాణికి టీవీ యాంకర్స్ ప్రతిభా పురస్కారాన్ని రిటైర్డ్ ఐఏఎస్ డా. కేవీ రమణాచారి బహూకరించి సన్మానించారు. గురువారం రాత్రి త్యాగరాయగానసభలో జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ 22వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కేవీ రమణాచారి మాట్లాడుతూ న్యూస్ చానళ్లలో యాంకర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. కళాపోషకులు చిల్ల రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత డా. వంశీ రామరాజు, సంఘసేవకులు వీరబోగ వసంతరాయలు, గానసభ మాజీ కార్యదర్శి ఆర్.శ్యామ్‌సుందర్, కాంతికృష్ణ, వెంకట్రావు, శ్రీకాంత్, గుదిబండి వెంకటరెడ్డి, శిరీష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కుమారి అక్షయ భరతనాట్య ప్రదర్శన, సుప్రియా చక్రవర్తి అన్నమాచార్య కీర్తనల ఆలాపన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



సూర్యప్రకాష్‌కు మల్టిపుల్ అవార్డును బహూకరిస్తున్న బాబురావు, సునీల్‌కుమార్

లయన్స్ మల్టిపుల్ అవార్డు ప్రదానం

చిక్కడపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ డైరెక్టరీ ప్రముఖులు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అదనపు కార్యదర్శి బి.సూర్యప్రకాష్‌కు లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ అవార్డును బహూకరించారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.జి.బాబురావు, సౌత్ ఏషియా ఏరియా లీడర్ ఆర్.సునీల్‌కుమార్ అవార్డును బహూకరించారు.

కళాకారులకు గుర్తింపు, హెల్త్‌కార్డులు ఇవ్వాలి

హైదరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కళాకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు అందించి, అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ప్రజానాట్యమండలి ప్రతినిధులు గురువారం పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం సమర్పించారు. క్రీడా రంగానికి ఇచ్చే ప్రాధాన్యం కళాకారులకు కల్పించాలని వారు కోరారు. తెలంగాణలో గ్రామీణ కళలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సీపీఐ నాయకులు చాడ వెంకట్‌రెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే పర్యాటక అభివృద్ధి సంస్థలో సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధం చేయాలని కోరుతూ సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మంత్రి జూపల్లి కృష్ణారావుకు మరో వినతిపత్రం ఇచ్చారు.



నిరసన తెలుపుతున్న సామాజిక ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు, కార్యకర్తలు

దళితులకు న్యాయం చేయాలని నిరసన

చిక్కడపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ద్రోహం చేసిందని, ఆ బడ్జెట్ సమీక్షించి సవరించాలని సామాజిక ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. నేషనల్ దళిత కోఆర్డినేషన్ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆయా సంఘాల నేతలు, కార్యకర్తలు గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో నిరసన చేపట్టారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అధ్యక్షత వహించారు. డీబీఎఫ్ జాతీయ కోఆర్డినేటర్ కొరివి వినయ్‌కుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.వెంకట్రాములు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, బీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, ఏఐఏఆర్ఎల్ఏ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, సీడీఎస్ కన్వీనర్ రామ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ప్రసంగించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సమర్పించిన 2024-25 బడ్జెట్ దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించారు. దేశంలో దళితులు 20 శాతం ఉండగా కేవలం 11శాతం నిధులు మాత్రమే కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోట రమేష్, కృపాసాగర్, బాలపీరు, పవన్, కుమార్, రాజు, పులి కల్పన, ఆంజనేయులు, షేక్ హసన్‌అలీ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణతో 59 ఉపకులాలకు నష్టం

కవాడిగూడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వల్ల దళితుల్లో ఉన్న 59 ఉపకులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక చైర్మన్ బేర బాలకిషన్ ఆరోపించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుడు రాంబాబు నాయక్‌లకు గురువారం వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు బీంసేన, రాజు, మొగిళ్ల మల్లేష్, గోపీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

బేడ, బుడగ జంగాలకు

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బేడ, బుడజ జంగాలకు జనాభా ప్రాతిపదికన అన్నిరంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బేడ, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వీరప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మన్నెం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, మల్లికార్జున్, దేవరాజు, దశరథం, రమేష్, కల్యాణ్‌రామ్, రాంగోపాల్, రాంబాబు, మల్లేష్, బాణప్ప, రవి, చంద్ర పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరి



వ్యాక్సిన్ శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ రాకేష్

ముషీరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు తప్పనిసరి టీకాలు ఇప్పించాలని భోలక్‌పూర్ డివిజన్‌లోని బైబిల్ హౌస్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాకేష్ సూచించారు. గురువారం యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో చిన్నారులకు జేఈ వ్యాక్సీన్ వేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఏఎన్ఎంలు లక్ష్మీబాయి, లత, ఆశా వర్కర్లు హేమలత, కృష్ణవేణి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి పరామర్శ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడిన జూలు నాగార్జునను గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ గురువారం ఆస్పత్రిలో పరామర్శించారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందాపురానికి చెందిన గీతా కార్మికుడు దేశగాని వెంకటేశంగౌడ్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాటిచెట్టు పైన ఉరేసుకున్నాడు. అతడిని కాపాడేందుకు నాగార్జునగౌడ్ చెట్టు ఎక్కుతూ జారిపడ్డాడు. నాగోల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా నారాయణగౌడ్ పరామర్శించారు.

10, 11 తేదీల్లో జాబ్‌మేళా

రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 10, 11వ తేదీల్లో పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ (గ్రీన్‌లాండ్స్), రాంకీ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ సహకారంతో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ డైరెక్టర్ సురేష్‌కుమార్, పరవస్తు ఫౌండేషన్ అధ్యక్షుడు మధుకర్‌స్వామి తెలిపారు. ఐటీ, ఫార్మా, ఐటీఈఎస్, మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, రిటైల్ రంగాలకు చెందిన 100కు పైగా సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని వారు తెలిపారు. జాబ్‌మేళాలో 10 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు పాల్గొనవచ్చని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 8121212873, 7337373375లో సంప్రదించాలని వారు సూచించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అన్నపూర్ణనగర్‌లో డ్రైనేజీ పైపులైన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు, పక్కన కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్ తదితరులు

గోల్నాక, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. గురువారం గోల్నాక డివిజన్ అన్నపూర్ణనగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులకు కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా నియోజకవర్గాన్ని ప్రజలందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతానన్నారు. కార్యక్రమంలో జలమండలి డివిజన్ మేనేజర్ రోహిత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట జనార్దన్, లింగంగౌడ్, బి.నర్సింగ్‌రావుయాదవ్, రెడపాక రాము, కె.లక్ష్మణ్‌గౌడ్, సి.నర్సింగ్‌ముదిరాజ్, ప్రభాకర్‌ముదిరాజ్, పి.అంజయ్యచారి, వై.బుచ్చిరెడ్డి, బోదాస్ శేఖర్, మల్లేష్‌గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై సమావేశం

ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కాలేరు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంబర్‌పేట నియోజకవర్గంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై చర్చించారు. పెద్దఎత్తున నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో డైరెక్టర్స్ ఆఫ్ ఆపరేషన్-1 విజయరావు, డీజీఎం కృష్ణ, ఏఈ మాజీద్, భావన, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీకాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న టీఆర్‌టీకాలనీ ప్రతినిధులు

రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అడిక్‌మెట్ డివిజన్‌లోని టీఆర్‌టీ కాలనీలో నెలకొన్న కలుషితనీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. గురువారం టీఆర్‌టీకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్, సయ్యద్ అస్లాంలు తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్‌టీకాలనీ ప్రతినిధులు టక్కరి శ్రీనివాస్, సందీప్, వంశీకృష్ణ, సాయినాగేష్, జీవన్, తరుణ్, శివం, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

గంగతెప్పోత్సవ శోభాయాత్ర

ముషీరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఈనెల 18న నగరంలో నిర్వహించే గంగతెప్పోత్సవ శోభాయాత్రను గంగపుత్రులు విజయవంతం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం తెలంగాణ గంగతెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కమిటీ ప్రధాన కార్యదర్శి బిజ్జి కనకేష్ కుమార్ మాట్లాడుతూ గంగతెప్పోత్సవ శోభాయాత్ర సందర్భంగా ఖైరతాబాద్‌లోని ఏడుగుళ్ల దేవాలయం నుంచి ఊరేగింపు ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు నర్సింహ, రాజు, బాబురావు, రాములు, శేఖర్, కనకమ్మ, కుమార్ పాల్గొన్నారు.

నగరంలో మరిన్ని బస్సులను నడపాలి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



ఆర్టీసీ బస్‌భవన్ ఎదుట ధర్నాలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తదితరులు

రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నగరంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను పెంచాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రజారవాణా మెరుగుపరిచేందుకు ఆర్టీసీ యాజమాన్యం కొత్త బస్సులను పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నగర కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ బస్‌భవన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడం వల్ల బస్సులు సరిపోవడం లేదని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు మాట్లాడుతూ బస్సులతో పాటు మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లను పెంచాలన్నారు. అనంతరం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీనివాస్‌రావు, మహేందర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్‌కు ఆర్టీసీ బస్సులు

బర్కత్‌పుర, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ బస్టాండ్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్‌కు ఆర్టీసీ బస్సు సర్వీసులను నేడు ప్రారంభిస్తున్నట్లు గ్రేటర్ ఈడీ వెంకటేశ్వర్లు, డిపో మేనేజర్ టి.రఘు తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 6 నుంచి రాత్రి 10గంటల వరకు ప్రతీ అరగంటకు ఒక బస్సు ఉంటుందని వారు తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి ఉదయం 7.10 నిమిషాలకు మొదటి బస్సు ప్రారంభమవుతుందని తెలిపారు.



డీబీఆర్ మిల్ యూపీహెచ్‌సీలో మొక్కలను నాటుతున్న కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, డాక్టర్ అవంతి, సిబ్బంది



ముషీరాబాద్‌లో మట్టికుప్పల తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

కవాడిగూడ/బర్కత్‌పుర/గోల్నాక/నల్లకుంట/ముషీరాబాద్/రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డీబీఆర్ మిల్ యూపీహెచ్‌సీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ అవంతి, సిబ్బంది, బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కాచిగూడ డివిజన్ పరిధిలోని బాలప్పబాడ, కుర్మబస్తీ, లింగంపల్లి తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి పర్యటించారు. స్వచ్ఛదనం-పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎంసీ మారుతీదివాకర్, ఏఎంహెచ్‌వో హేమలత, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, నాయకులు కృష్ణకుమార్, సుబాష్‌పటేల్, క్షీరసాగర్, వాసు, సంతోష్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు. గోల్నాక డివిజన్ నెహ్రూనగర్ నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారం, మట్టికుప్పలను తొలగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, డీఎంసీ మారుతీదివాకర్, ఏఎంహెచ్‌వో డాక్టర్ హేమలత పాల్గొన్నారు. నల్లకుంట డివిజన్‌లోని మోరంబస్తీ, వివేకానందనగర్, పాత రామాలయం వీధి, డాక్టర్ చారివీధి తదితర ప్రాంతాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో మట్టికుప్పలను కార్పొరేటర్ అమృత జీహెచ్ఎంసీ సిబ్బందితో తొలగించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ నోడల్ ఆఫీసర్ రవీందర్, ఏఈ దివ్య, నరేందర్, కేశవరం, బాబురావు తదితరులు పాల్గొన్నారు. ముషీరాబాద్ గంగపుత్రకాలనీ కళాధర్‌నగర్‌లో మట్టికుప్పలను తొలగించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, బీజేపీ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని రామకృష్ణనగర్ పార్కులో స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, హార్టికల్చర్ సూపర్‌వైజర్ శ్రీధర్, వార్డు ఇన్‌చార్జి పవన్ పాల్గొన్నారు.



నల్లకుంటలో అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ అమృత, తదితరులు

ప్రభుత్వాలు మేల్కొనకపోతే మరిన్ని విపత్తులు

రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి విపత్తులకు, విలయాలకు ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణియే కారణమని సెంటర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నక్కసాయి భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాలు మేల్కొనకపోతే భవిష్యత్తులో మరిన్ని విపత్తులు సంభవించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విపత్తులకు కారణం 'ప్రకృతి ప్రకోపమా-మానవ తప్పిదమా' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రోనీ క్యాపిటల్ ఇజం ప్రకృతి విలయాలకు దారి తీస్తుందన్నారు. ప్రతిదానిని లాభాపేక్షతో చూడడం వల్ల మానవ మనుగడకే ప్రమాదం వచ్చిందన్నారు. అందుకే ప్రకృతి విధ్వంసాన్ని నివారించడానికి ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విపత్తులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రముఖ పర్యావరణవేత్త లుబ్న సార్వత్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు ప్రకృతి విధ్వంసానికి పూనుకుంటున్నాయని అన్నారు. తద్వారా విపత్తులు, విలయాలు ఏర్పడి వేలాదిమంది పేదలు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త సోమ మరల మాట్లాడుతూ టూరిజం డెవలప్‌మెంట్ పేరుతో అనేక రాష్ట్రాల్లో ప్రకృతి విధ్వంసం జరుగుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలు లాభాల కోసం పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో పర్యావరణ వేత్తలు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ నారాయణరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, కార్యదర్శులు రాజా, వెంకటరమణారెడ్డి, సభ్యులు లింగస్వామి, వెంకట్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ భాస్కర్‌రెడ్డి

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ల వినతులు

ముషీరాబాద్/రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కోరారు. గురువారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. రాంనగర్ డివిజన్‌లో గతంలో నిధులు లేక రద్దయిన రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి రీటెండర్లు పిలవాలని కోరుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి వినతిపత్రం అందజేశారు.

పార్థీవాడబస్తీ సమస్యల పరిష్కారానికి చర్యలు

- కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): పార్థీవాడబస్తీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ తెలిపారు. బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్ తదితరులతో కలిసి ఆమె పార్థీవాడబస్తీలో గురువారం పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్థీవాడ బస్తీవాసులు ఎంఎస్ శ్రీనివాస్, రాఘవేంద్ర, రాము, ఎస్.రాజ్‌కుమార్, నిఖిల్, చందు, భాగ్యరేఖ, విజయలక్ష్మి, బీజేపీ నేతలు శ్రీకాంత్, సాయికుమార్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

● అన్నదానం



బోనాల వేడుకల ముగింపు సందర్భంగా కాచిగూడ డివిజన్ నింబోలి అడ్డాలోని మహాకాళి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త రాజేందర్‌పటేల్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బిల్డర్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ సూరి, స్థానిక నేత సుభాష్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు

- బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి

ఆంగ్లంపై విద్యార్థులు పట్టు సాధించాలి

రాంనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలని కెరీర్ గైడెన్స్ నిపుణులు ఎన్.వి.పార్థసారధి సూచించారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ఇంగ్లీష్ భాష - కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యత'పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ రాజేష్‌కుంద్రా, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, ఇంగ్లీష్ హెచ్‌వోడీ కె.కవిత మాట్లాడారు. ఇంగ్లీష్‌పై నైపుణ్యాతను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మా ప్లాట్ ఇప్పించి న్యాయం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వానికి బాధిత దంపతుల విజ్ఞప్తి

నల్లకుంట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్‌లో తమ పేరిట ఉన్న ప్లాట్‌ను ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో బాధిత దంపతులు మామిడిశెట్టి లక్ష్మి, అబ్బులు మాట్లాడారు. సీతాఫల్‌మండి చిలకలగూడలోని ఇంటి నంబర్ 12-10-416/413, జై హనుమాన్ లాండ్‌మార్క్ అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో తమ పేరిట ఉన్న 501 ప్లాట్‌లో ప్రశాంత్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నారని తెలిపారు. ప్రభాకర్ అనే వ్యక్తి బుధవారం సాయంత్రం 20 మంది మహిళలతో వచ్చి ప్రశాంత్ ఇంటి సామగ్రిని బయటకు విసిరేసి బలవంతంగా ప్లాట్‌ను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై స్థానిక చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

రాంగ్ రూట్‌లో ప్రయాణం ప్రమాదకరం

అంబర్‌పేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, వాటి నుంచి కాపాడుకోవడం కోసం నిబంధనలు పాటించాలని ట్రాఫిక్-2 డీసీపీ అశోక్‌కుమార్ సూచించారు. ట్రాఫిక్-2 డీసీపీ పరిధిలోని 6 ట్రాఫిక్ పీఎస్‌ల పరిధిలో రాంగ్ రూట్‌లో ప్రయాణం చేసిన దాదాపు 70 మందికి అంబర్‌పేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో అవగాహన శిబిరం నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరమైన శిక్షలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్-2 అడిషనల్ డీసీపీ షాబీర్ హుస్సేన్, ఏసీపీ సంపత్‌కుమార్, అంబర్‌పేట ట్రాఫిక్ సీఐ లెనిన్ బాబు, నారాయణగూడ, చిలకలగూడ, సుల్తాన్‌బజార్, నల్లకుంట, కాచిగూడ ట్రాఫిక్ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్

కవాడిగూడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఆయా ప్రాంతాల్లో పార్కు చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని గాంధీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 4 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం గాంధీనగర్ పీఎస్‌లో ఏసీపీ వై.మొగులయ్య, సీఐ డి.రాజు కేసు వివరాలను వెల్లడించారు. గాంధీనగర్‌లో నివసిస్తున్న వనపర్తికి చెందిన పత్లవల్ గోపాల్ నాయక్ (35) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. జల్సాల కోసం దొంగతనాలు ప్రారంభించాడు. విశ్వసనీయ సమాచారం మేరకు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, దొంగతనాలు ఒప్పుకున్నట్లు తెలిపారు. క్రైమ్ ఎస్ఐ మహ్మద్ నహీమ్‌ఖాన్ ఆధ్వర్యంలో గోపాల్‌నాయక్ నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం బహిరంగసభ

చిక్కడపల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ఆధ్వర్యంలో ఈనెల 10న సాయంత్రం అశోక్‌నగర్ వెల్ఫేర్‌సెంటర్ భవనంలో బహిరంగసభ జరుగుతుందని పీఠం ప్రతినిధి త్రిమూర్తుల గౌరీశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వకర్మీయుల సమస్యలపై చర్చతో పాటు బాణాల మల్లికార్జునరావు వెలువరించిన విశ్వకర్మ-ఆయన సంతతి గ్రంథావిష్కరణ జరుగుతుందని ఆయన తెలిపారు. బ్రహ్మశ్రీ ఆచార్య చంద్రపాటి నాగవరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, విశ్వకర్మీయులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.



తెలంగాణ బాలోత్సవం సంస్థ ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. బాలోత్సవం సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు భూపతి వెంకటేశ్వర్లు, ఎం.సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి - ఫొటో: ఆంధ్రజ్యోతి, స్టాఫ్‌ఫొటోగ్రాఫర్

